నవభూమి
హైదరాబాద్
02 నవంబర్,2024 శనివారం పేజిలు:12
www.epaper.navabhoomi.in



# వైభవంగా 'సదర్' సమ్మేళనం

**హైదరాబాద్-నవభూమి:** 'సదర్' అనగానే దున్నరాజుల విన్యాసాలు.. యాదవులు తమ జీవనాధారమైన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలతో వేడుక జరిగే ప్రాంతానికి వచ్చి చేసే సందడి.., దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం, దున్నలపై నిలబడి హాకీ కర్రతో చేసే నృత్యాలు ప్రధానాకర్షణ.

దీపావళి రెండోరోజున 'సదర్' సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఐక్యతను చాటుతారు.

మొదలైంది ఇలా... సుమారు 80 ఏళ్ల క్రితం దివంగత సలంద్రి న్యాయం చౌదరి మల్లయ్య యాదవ్ సదర్ వేడుకలను ప్రారంభించారు. నారాయణగూడ వైఎంసీఏ కూడలిలో ఇది మొదలైంది. ఆ తర్వాత మల్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులు, పూర్వీకులు ఏ సంప్రదాయాన్ని అనుసరించారో దాన్నే నేటికీ పాటిస్తున్నారు. కాచిగూడ, నింబోలిఅడ్డ, ఖైరతాబాద్, సైదాబాద్, మారెడ్‌పల్లి, పాతబస్తీలో కూడా సదర్ సందడి కనిపిస్తుంది.

తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, విదేశీ ప్రతినిధులు కూడా దున్నరాజుల విన్యాసాలు వీక్షించడానికి వస్తుంటారు. పంజాబ్, హరియాణ, గుజరాత్ వంటి రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా దున్నరాజులను తీసుకొస్తారు. ఈసారి హరియాణ నుంచి ముర్రా జాతికి చెందిన 3 వేల కిలోల భారీకాయంతో ఉండే 'ఘోలు-2' దున్నరాజు వచ్చాడు. ప్రపంచంలో ఎత్తైన దున్నరాజు బాహుబలి (స్కంద సినిమా ఫేం), చేతక్ మహారాణా ప్రతాప్, వీరా మిల్క్ టీత్ ఛాంపియన్ ఇలా మరెన్నో మేలిమిజాతి దున్నరాజులు కనువిందు చేయనున్నాయి.

# ప్రైవేట్ బస్సు బీభత్సం

- ద్విచక్ర వాహనదారుడిని 200 మీటర్లు ఈడ్చుకెళ్లిన వైనం
- రాంకీ డంపింగ్ యార్డులో సర్కిల్ ఇన్‌ఛార్జి హరికృష్ణ మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని తోటి ఉద్యోగుల ఆందోళన
- బాధితుడి కుటుంబాల వారికి నచ్చజెప్పి పంపించేసిన పోలీసులు



**జీడిమెట్ల-నవభూమి:** రహదారిపై ప్రైవేట్ బస్సు బీభత్సం సృష్టించింది. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు కింద పడిన వ్యక్తిని 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటన జీడిమెట్ల ఠాణా పరిధి షాపూర్‌నగర్‌లో జరిగింది. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ వివరాల ప్రకారం.. యాప్రాల్‌లో నివాసముండే నాగురి హరికృష్ణ(44) గతంలో ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ పొందాడు. నాలుగేళ్ల నుంచి జగద్గిరిగుట్టలోని రాంకీ డంపింగ్ యార్డులో సర్కిల్ ఇన్‌ఛార్జిగా చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బుధవారం ఉదయం 6 గంటలకు ద్విచక్ర వాహనంపై షాపూర్‌నగర్ నుంచి సూరారం వైపు వెళు _న్నాడు.

అదే మార్గంలో ఆర్కే ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హరికృష్ణను ఢీకొట్టింది. అతడు బస్సు కింద పడిపోయాడు. బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో అతడిని గమనించకుండా సుమారు 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లాడు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు కేకలు వేయడంతో బస్సును నిలిపాడు. అప్పటికే హరికృష్ణ మృతిచెందినట్లు స్థానికులు గుర్తించారు. రాంకీ సంస్థ సిబ్బంది ఘటన స్థలానికి వచ్చి రోడ్డుపై బైఠాయించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే మృతిచెందినట్లు నినాదాలు చేశారు. వారికి కార్మిక సంఘం నేత మదన్‌గౌడ్ అండగా నిలిచారు.

గంటసేపు ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, ఎస్సై ఆంజనేయులు వారికి నచ్చజెప్పి పంపించారు. మృతుడి భార్య లక్ష్మీమునీశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది.



# పడిపోయిన వాయు నాణ్యత

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** దీపావళి నేపథ్యంలో నగరంలో వాయునాణ్యత గంట గంటకీ పడిపోయింది. అర్ధరాత్రి 2గంటల వరకు టపాసులు కాల్చడంతో నగరమంతా పొగ కమ్మేసి వాయు నాణ్యతా సూచీ (ఎక్యూఐ) 171కి చేరింది.

నగరంలో సాయంత్రం 6 గంటల వరకు వాయు నాణ్యత 43గా నమోదు కాగా.. అర్ధరాత్రి 2 గంటలకు 171కి చేరింది. అనేక ప్రాంతాల్లో వాయునాణ్యత 100కి పైగా నమోదవ్వడం గమనార్హం. రాత్రి 7 గంటలకు 80, 8 గంటలకు 93, 9గంటలకు 113, 10 గంటలకు 132, 11 గంటలకు 133, 12గంటలకు 133, అర్ధరాత్రి 1 గంటకు 139, అర్ధరాత్రి 2 గంటలకు 171గా నమోదై.. క్రమంగా తగ్గుతూ శుక్రవారం సాయంత్రం 6గంటలకు 43గా నమోదైంది.

**వేర్వేరు ప్రాంతాల్లో పరిస్థితి ఇదీ..**

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రారంభించిన 'సమీర్ యాప్'లో నమోదైన వివరాల ప్రకారం...హెచ్‌సీయూ మినహా అనేక ప్రాంతాల్లో వాయునాణ్యత సూచీ 100కి పైగా నమోదైంది. ముఖ్యంగా రాత్రి 11గంటల నుంచి అర్ధరాత్రి 1గంటల ప్ర్యాతంలో వాయునాణ్యత పడిపోయి పార్టిక్యులేట్ మ్యాటర్ పరిమాణం అమాంతం పెరిగింది. ఈసీఐఎల్ కాప్రాలో ఏక్యూఐ 165గా నమోదు కాగా.. రాత్రి 11 నుంచి అర్ధరాత్రి 1గంట వరకు పీఎం 2.5 స్థాయి భారీగా నమోదైంది. నిర్దేశిత పరిమితుల ప్రకారం పీఎం 2.5 పరిమాణం ఘనపు మీటరు గాలిలో 40 మైక్రోగ్రాములకు మించకూడదు. కానీ కాప్రాలో అర్ధరాత్రి వేళ 88 నుంచి 327 మధ్య నమోదైంది. పీఎం 10 పరిమాణం ఘనపు మీటరు గాలిలో 60 మైక్రోగ్రాములకు మించకూడదు. కానీ రాత్రి 11గంటల నుంచి అర్ధరాత్రి 1గంటల వరకు 144కి మించి నమోదైంది

కోకాపేట్‌లో వాయునాణ్యత సూచీ 143గా నమోదు కాగా పీఎం 2.5 పరిమాణం 100 నుంచి 182 మధ్య, పీఎం 10 స్థాయి 276 మైక్రోగ్రామలు వరకు నమోదైంది.

కొంపల్లి వద్ద వాయునాణ్యత సూచీ 177 నమోదుకాగా పీఎం 2.5 పరిమాణం 125 నుంచి 155 మధ్య నమోదైంది. పీఎం 10 స్థాయి 92 నుంచి 300 మధ్య నమోదైంది.

నాచారంలో వాయునాణ్యత సూచీ 113, రామచంద్రాపురంలో 167, సనత్‌నగర్‌లో 150, జూపార్కు వద్ద 138గా నమోదైంది. పీఎం 2.5, పీఎం 10 స్థాయులు పరిమితికి మించి నమోదయ్యాయి.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఏస్ ఆనందరావు



**ఖైరతాబాద్ నవంబర్ 01(నవభూమి ప్రతినిధి)–** ప్రతి ఏటా దీపావళి తర్వాత స్వీట్స్ మరియు పెనిలు పంచడంకేఎస్ఆనందరావుపాటిస్తున్నసాంప్రదాయం దీపావళి పర్వదినం పురస్కరించుకుని గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే.ఎస్ఆనందరావు నగరమేయర్. గద్వాలవిజయలక్ష్మి. ని మర్యాద పూర్వకంగా కలుసుకుని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏటా దీపావళి పండుగ తరువాత పార్టీ నాయకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు, విలేకరులకు స్వీట్లు పంచడం అనేది కేఎస్ ఆనందరావు పాటిస్తూ వస్తున్న సత్సాంప్రదాయం. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఆయన మేయర్ గద్వాల విజయలక్ష్మికి స్వీట్లు మరియు పెనీలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో నర్రా శ్రావణ్ కుమార్ సాయికుమార్ అల్లాడి సాయికుమార్, ఎం సుజిత్ వర్మ పాల్గొన్నారు.

## బీసీ కుల గణ పక్రియపై నేడు కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం



**కూకట్‌పల్లి, నవంబర్ 01, (నవభూమి ప్రతినిధి) :** బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం సంపద సమాన పంపిణీ కొరకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బీసీ కుల గణన కార్యక్రమం కొరకు బీసీ సంఘాల పెద్దల సూచనలు సలహాలు తీసుకొని పలు విషయాల గురించి అందరితో చర్చించడానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కుల గణ పక్రియ పై మీ సూచనలు సలహాల సమావేశం కొరకు శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు, కొంపల్లి లోనీ సినీ ప్లానెట్ వెనకాల ఉన్న కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీల హామీ మేరకు. మల్లికార్జున ఖర్గే సారథ్యంలో బీసీ కుల గణన ప్రక్రియకు నాంది పలకునుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు. కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బిసి సెల్ నాయకులు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## దీపావళి సంబరాలు

**హైదరాబాద్, సెప్టెంబర్, 1, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల మాజీ చైర్పర్సన్ పట్నం సునీత రెడ్డి దంపతుల గృహంలో దీపావళి సంబరాలు. కుమారుడు రినీష్ రెడ్డి కూతురు మనీషా రెడ్డి, అల్లుడు హిమదీప్ రెడ్డి తదితరులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులు. అందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నేతలు



# దోబీఘాట్ సమస్య పరిష్కారం పరిష్కరించండి

■ ధర్నాకు కూర్చుంటానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ హెచ్చరిక






**నేరేడుమెట్ నవభూమి నవంబర్ 01:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని జ్యోతినగర్ 856 సర్వే నంబర్ లో గల దోబిఘాట్ సమస్య పై మల్కాజ్గిరి తాసిల్దార్ సీతారాం ని రాజకులతో కలిసి సమావేశమైన స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,1985 నుండి2021వ సంవత్సరం వరకు రజకులు తమ కులవృత్తిని జ్యోతి నగర్ ధోబిఘాట్లో కొనసాగించారు, అయితే శిధిలావస్థకు చేరిన దోబిఘాట్ ను అన్ని సౌకర్యాలతో పునర్ణిమించిస్తామని బల్దియా అధికారులు దోభిఘాట్ ను కూల్చివేశారు,చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన తర్వాత స్థానిక కాలనీ వాసులు ఒకరిద్దరు అడ్డంకులు సృష్టించడంతో ధోభిఘాట్ పనులు నిలిచిపోయినాయి, అప్పటి నుండి రజకులకు కుల వృత్తి చేసుకోవడం ఇబ్బందికరంగా మారింది. అధికారులు మాత్రం నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. గతంలో రజకులు ఎమ్మెల్యే ని ఈ విషయం పై కలవగా, ఎమ్మెల్యే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగింది. అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఏకంగా రాజకులందరిని వెంట తీసుకొని స్థానిక తాసిల్దార్ ను తన కార్యాలయంలో కలిశారు. ఈ సమస్యను ఒక్క వారం రోజుల లోపు ఒక్క కొలిక్కి తీసుకురాకపోతే తహసిల్దార్ కార్యాలయం ఎదుట తానే స్వయంగా ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. దశాబ్దాలుగా అక్కడే జీవన్ సాగిస్తున్న రాజకులకు అన్యాయం చేయాలని కొంతమంది స్వార్థపరులు చూస్తున్నారని, అధికారులు రాజకీయాలకు తలొగ్గితే, సమాజంలో సామాన్యుడి బ్రతుకు ప్రశ్నార్థకం అవుతందని ధ్వజమెత్తిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

# మందులు లేకుండా బస్తి దావఖానా నడపడం ఎలా?

■ బస్తీ దవాఖానాలో మందులు లేక రోగులు వేనిక్కిపోతున్నార్,

■ బస్తీ దవాఖానా లో పనిచేసే, డాక్టర్ నుంచి సమాదానం లేదు,

■ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,





**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేడు శ్రీనివాస్ నగర్ ఈ సేవ సెంటర్ వద్ద ఉన్నా బస్తి దావఖాన ను సందర్శించడం జరిగింది. పేద ప్రజలకు వైద్యాన్ని ఉచితంగా అందుబాటులో ఉంచడానికి గత ప్రభుత్వం ఢిల్లీ తరహాలో బస్తి దావఖానలను ప్రారంభించడం జరిగింది.కానీ నేడు ఆ బస్తి దావఖనలో కనీసం బీపీ,షుగర్ లాంటి మందులు కూడా లేవని ప్రజలు రోగులు నిత్యం మందులు లేవని తిరిగి వెళ్ళిపోతున్నారని,ఉన్న మందులు కనీసం 10రోజులకు కూడా సరిపోవట్లేదని అలాగే రక్త పరీక్షలు కూడా సరిపోను చెయ్యట్లేదని దానికి సరిపడా సైరాంజీ లు లేవని డాక్టర్,లాబ్ అసిస్టెంట్ చెపుతున్నారని దీని వల్ల ప్రజలకు ఉపయోగమే లేకుండా పోయిందని కావున అధికారులు తక్షణమే స్పందించి రోగులకు సరిపడా నాణ్యమైన మందులనుసరఫరా చెయ్యాలని, ప్రభుత్వానికి చేత కాకపోతేప్రజలనుమభ్యపెట్టకుండా ఆసుపత్రిలను మూసుకోవాలని అన్నారు. డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్‌కు ఫోన్ లో సిపిఐ నాయకత్వం సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని,ఇలాంటి డి ఎమ్ హెచ్ ఓ వల్ల ప్రజలకు ఉపయోగం లేదని ఇలాగే వ్యవహరిస్తే పై అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు సదానంద్, సహాదేవ్ రెడ్డి,మునిసిపల్అధ్యక్షుడురాములు,జైపాల్ రెడ్డి,ప్రజానాట్యమండాలి బాబు,స్థానికులు కయ్యుమ్,క్రాంతి,ఇమామ్ లు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యూహం, మేనిఫెస్టోపై కసరత్తు





**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి–** జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి వ్యూహం.. విడుదల చేయాల్సిన మేనిఫెస్టో పై శుక్రవారం సాయంత్రం రాంచీలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీచేసి వేణుగోపాల్, ఎన్నికల ఇంచార్జ్ భట్టి విక్రమార్క , ఝూర?ండ్ పిసిసి అధ్యక్షుడు కేశవ్ మహతో కమలేష్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు గులాం అహమద్ మీర్ సాబ్ , గౌరవ్ , బి కే హరీప్రసాద్ ,గులాం అహమద్ మీర్ , ఎలెక్షన్ ఇన్చార్జి రామేశ్వర రావు తదితరులు మేనిఫెస్టో అంశాలను కూలంకషంగా చర్చించారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



**కూకట్‌పల్లి, నవంబర్ 01, (నవభూమి ప్రతినిధి) :** దీపావళి పండుగ సందర్భంగా పి ఎ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ ప్రజలకు కాలనీ వాసులకు ముఖ్య నాయకులకు, పత్రిక మిత్రులకు ఉన్నతాధికారులకు కమిటీ సభ్యులకు, కాలనీ వాసులకు, బంధు మిత్రులకు దీపావళి పండుగ సిరి సంపదల కోటి వెలుగుల రవళి రావాలని మన అందరి కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యప్ప స్వాములతో శ్రీ శబరి గిరీశా మహా పాదయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 1: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ గాజులరామారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి గారు ఈరోజు అయ్యప్ప స్వామి మలధారా ఇరుముడి 150 మంది స్వాములతో శ్రీ శబరి గిరీశా మహా పాదయాత్ర సామీతి సోములు యాదవ్, బుచ్చిబాబు, బాలు గురుస్వాముల ఆధ్వర్యంలో 41 రోజుల పటు శ్రీశ్రీశ్రీ భూ లక్ష్మమ్మ దేవాలయం బేగంపేట్ నుండి శ్రీ శబరి గిరి శాప మహాపాదయాత్ర చేస్తున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొ లన్ హన్మంత్ రెడ్డి పూజలో పాల్గొని వారి పాదయాత్ర క్షేమంగా సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రమేష్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సన్నాహక సమావేశంలో పాల్గొన్న

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలం గౌడ్ , టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి జంగయ్య యాదవ్ , అధికార ప్రతినిధి సత్యం శ్రీ రంగం ,నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణలో బీసీల ముఖ చిత్రాన్ని మార్చబోతున్న కులగణన

■ **జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి**



**ఖైరతాబాద్ నవంబర్ 01 ( నవభూమి ప్రతినిధి)** తెలంగాణలో బీసీల ముఖ చిత్రాన్ని మార్చబోతున్న కులగణన: జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామికులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు దేశానికి రోల్ మోడల్తెలంగాణలో చేస్తున్న కులగణన ఎన్నో రాష్ట్రాలకు ఊహించని బూస్టింగ్ రాహుల్ గాంధీ కులగణన ఇచ్చిన మాటని రేవంత్ రెడ్డి అమలు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు దేశానికి రోల్ మోడల్ గా మారనుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి తెలిపారు. కులగణనపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలు నిర్వహించి విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అందుకు బీసీ సంఘాలు సహకరించాలన్నారు. కులగణనను ఆపాలని కొందరు కుట్రలు చేస్తున్నారు. వారి చర్యలను బీసీలు గమనిస్తూనే ఉన్నారు. తప్పకుండా సమాధానం చెబుతాం. కేంద్రంలో ఎన్ డి ఎ సర్కార్ చేయాల్సిన జనాభా గణన లో కులగణన అసలు చేయడం లేదు. ఈరోజు తెలంగాణలో చేస్తున్న కులగణన ఎన్నో రాష్ట్రాలకు ఊహించని బూస్టింగ్ కానుంది. రాహుల్ గాంధీ కులగణన విషయంలో ఇచ్చిన మాటని రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా తెలంగాణ బీసీ జనం ఎదురుచూసిన క్షణాలు త్వరలోనే రాబోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ స్ఫూర్తితో కేంద్రం కూడా జనాభా గణనలో కులగణన చేయడం చాలా మంచిది. అదే కానీ చేయకపోతే అధికారం నుండి దిగిపోవడమే చాలా మంచిది. చేతకాని కేంద్ర ప్రభుత్వం ఎన్నేళ్లు అధికారంలో ఉండీ ఏమి లాభం. తెలంగాణ రాష్ట్రంలో కులగణనకు సంబంధించి గ్రామాలు, మండలాలు జిల్లాలో స్థాయిలో విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. బీసీ సంఘాలు, కుల సంఘాలు ఇందులో భాగం అవ్వాలి.కులగణన విషయంలో ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రతి ఒక్క బీసీ కుల సంఘాల నేతలు కూడా ప్రభుత్వ అధికారులకు సహకరించాలి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో బీసీ నేత ఆ బాధ్యతను తమ భుజాలపై వేసుకోవాలి. బీసీ కుల గణన విషయంలో ఏ ఒక్క కుటుంబం సమాచారం కూడా పక్కకు వెళ్లకుండా చూసుకోవాలి. అభాగ్యులకు, పేదలకు, నిరక్షరాస్యులకు ఈ విషయమై సమాచారం అందించాలి. రాష్ట్రంలో కులగణన జరుగుతోంది కాబట్టి, ప్రతి ఒక్కరూ మీ సమాచారాన్ని ఇవ్వడానికి ముందుకు రావాలని ముందే సమాచారాన్ని ఆయా కుటుంబాలకు తెలియజేయాలి. బీసీలలో ఇంకా చాలా మంది తమ కుల వృత్తులను నమ్ముకుని, పొట్టకూటి కోసం వేరే ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. అలాంటి వారికి ఆయా ప్రాంతాల్లోని బీసీ నాయకులు కుల గణన ఎప్పుడు జరుగుతుంది, ఏ సమయానికి జరుగుతుంది, ఏ యే వివరాలు అధికారులకు ఇవ్వాలనే విషయమై సమగ్ర అవగాహన కలిగించాలి. ప్రభుత్వాల దగ్గరకు సరైన, అసలైన డేటా చేరినప్పుడే పేదలకు మంచి చేయడం వీలవుతుందని దుండ్ర కుమారస్వామి తెలిపారు. సరైన డేటా లేకపోవడంతో బీసీలకు ఎలాంటి మంచి చేయాలో తెలియక ప్రభుత్వాలు కూడా సతమతమవుతూ ఉంటాయి. కాబట్టి, ఒక్కరు కూడా మిస్ అవ్వకుండా ఈ కులగణన సమయంలో సమాచారాన్ని అందించాల్సిందేనని కోరుకుంటూ ఉన్నాం. ఇక కుట్రలు చేసే వారు ఇక నైనా మీ బుద్ధి మార్చుకుంటే మంచిది. మీ దారుణాలు బయటకు వస్తే ప్రజల ముందు దోషులుగా నిలవడం కన్ఫర్మ్. మీరు మారుతారని, బీసీలకు మంచి చేసే నిర్ణయాలకు మోకాలడ్డు పెట్టారని ఆశిస్తూ ఉన్నాం.

# నేటి తరం యువత ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలి

■ **కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్‌పల్లి, నవంబర్ 01, (నవభూమి ప్రతినిధి) :** నేటి తరం యువత ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఘనత దివంగత భారత ప్రధాని ఇందిరా గాంధీది కొనియాడారు. త్యాగానికి ప్రతీక ఐన గాంధీ కుటుంబాన్ని కి ప్రధాని పదవి రెండుసార్లు అవకాశం వస్తే తృణప్రాయంగా వదిలేసిన ఘనత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ది అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా దేశంలో గరీబి హటావో, బ్యాంకుల జాతీయ కరణ, హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో పేదరిక నిర్మూలన చేసిన ఘనత ఇందిరా గాంధీదే అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎన్నో పద్యాలు పేదలకు ఇళ్ళు కేటాయించిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే పేదవాళ్లకు ఆనవాళ్లు అన్నారు. ఇందిరా గాంధీ హాయంలో దేశంలో ఎన్నో ప్రాజెక్టులు, పరిశ్రమలు స్థాపించారని గుర్తు చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదరికంలో ఉన్న ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు గంధం కరుణాకర్ నాయుడు, కూకట్ పల్లి సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, ఫణింద్ర కుమార్, రేష్మా, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, లక్ష్మీనారాయణ, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి,బాబురావు, రంగ స్వామి, వెంకటేశ్వరరావు, సూరిబాబు, అక్బర్, చోటు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాలుష్య రహిత దీపావళి పట్ల ప్రజలకి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అభినందనలు

■ **కాలుష్య రహిత దీపావళి పట్ల ప్రజలకి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అభినందనలు**

**హైదరాబాద్ నవంబర్ 01, (నవభూమి ప్రతినిధి) :**తెలుగు రాష్ట్రాలు సహా హైదరాబాద్ మహా నగరంలో ఈ సారి దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవడం పట్ల ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రజలకు అభినందనలు తెలిపింది. గురువారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, కన్వీనర్ ముదిగొండ త్యాగరాజు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కౌన్సిల్ నాయకులు ఈ సందర్భంగా, వివిధ రాష్ట్రాల్లో మాదిరిగా తెలుగురాష్ట్రాల్లో బాణాసంచా నిషేధం లేకున్నా, సింహభాగం ప్రజలు సున్నితంగా వ్యవహరించి, కాలుష్యాన్ని తగ్గించేలా దీపావళి జరుపుకోవడం ప్రశంసనీయమని అన్నారు. దీపావళి బాణాసంచాలు కాల్చడం వల్ల ఏర్పడే కాలుష్యాన్ని నివారించాలని కౌన్సిల్ పిలుపునిచ్చిన విషయం గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా, కౌన్సిల్ జాతీయ సలహాదారు తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) అడ్వైజర్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ట్రస్మా సంస్థ కూడా తమ పాఠశాలల్లో విద్యార్థులలో దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవాలని అవగాహన కల్పించడంతో, విద్యార్థులు కూడా కాలుష్య నివారణ దిశగా చైతన్యవంతంగా పాల్గొన్నారని కౌన్సిల్ అభినందించింది. కౌన్సిల్, బాణాసంచా వ్యాపారులు ఈ ఏడాది పండుగ సమయంలో నష్టపోయినందుకు బాధను వ్యక్తం చేస్తూ, వచ్చే దీపావళి నుండి కాలుష్య రహిత దీపావళి ఉద్యమంలో సహకరించాలనీ వారి సహకారంపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేసింది. అలాగే కాలుష్య నివారణపై ప్రజలలో అవగాహన కల్పించడం కోసం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సంబంధిత శాఖ మంత్రులు కృషి చేయడం పట్ల కౌన్సిల్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ప్రాతినిధ్యాన్ని తెలియజేసింది. తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్ మరియు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, కాలుష్య రహిత దీపావళిని జరిపిన ప్రతి కుటుంబానికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడంలో వారి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయం ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కోలను శ్రీ నివాస్ రెడ్డి,

## రోడ్డు సగం వేసి వదిలేసిన మున్సిపల్ అధికారులు

### గుంతలుగా మారిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు





**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:( నవభూమి ప్రతినిధి)** బౌరంపేట ప్రధాన రహదారి గత నెల రోజుల క్రితం సిసి రోడ్డు పనులు 70% పూర్తిచేసుకుని మిగిలిన భాగం వదిలేయడం వలన గుంత ఏర్పడి డ్రైనేజీ పైప్లైన్ వాటర్ పైప్లైన్ రెండు పగిలిపోయి నీళ్లు ఈ గుంతలో చేరడం జరిగింది వచ్చిపోయే వాహనాలు దారి వెంబడి నడిచిపోయే ప్రజలు తీవ్ర ఇబ్బందులను గురి అవుతున్నారు దీనిపైన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇప్పటికీ పదిసార్లు కమిషనర్ కి ఏఈ గారికి విన్నవించుకున్న ఈ రోజే బండ్లు లోడ్ అవుతున్నాయి ఇక ఈ మధ్యాహ్నం కల్లా రోడ్డు ప్రారంభమవుతుందని ఇప్పటికీ ఎన్నోసార్లు చెప్పారు కానీ అక్కడ ఏం జరిగింది లేద పట్టించుకోవడం విమర్శ ంచారు అధికారులు స్పందించి రోడ్డు వేయాలనీ లేని పక్షంలో ఆందోళనకు దిగాల్సి వస్తుందనీబిజెపి నాయకులు పి కృష్ణారెడ్డి హెచ్చరించారు

## నేడు కొంపల్లిలో కులగణన సమావేశం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** నియోజవర్గంలో :ఈనేల 2,న శనివారం మధ్యాహ్నం.2:00 గం. %ఖఎ=% గార్డెన్స్ కొంపల్లిలో మేడ్చల్-మల్కాజ్గిరి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగనున్న లిజిల్లా కులఘనన సన్నాహక సమావేశనికిలి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్ఐ నాయకులు, ఐఎన్ టి యు సి నాయకులు యకులు. ఈ యొక్క కార్యక్రమంలో కుల సంఘల నేతలను తీసుకొనిరాగలరని కోరుతున్నాము.

# మహేశ్వరరెడ్డి వ్యాఖ్యలు అవగాహన లేనివే

- ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్



**ఖైరతాబాద్ నవంబర్ 01 (నవభూమి ప్రతినిధి)** ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ మహేశ్వర్ రెడ్డి రాజకీయ అజ్ఞాని తెలంగాణా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో 7 నెలలు మాత్రమే అధికారంలో ఉంటారని అని అంటున్నారు మహేశ్వర్ రెడ్డి కి కొంచమైన ఇంకిత జ్ఞానం ఉందా అని అడుగుతున్నాను. బీజేపి పార్టీలో ఒక ఎంఎల్ఏ గా ఉన్నారు సిఎల్పి గా పని చేస్తున్నారు.సిపి గా ఉన్నారు అవగాహన లేకుండా మాట్లాడుతున్నావ్ ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద మంచి మార్కులు ఉన్నాయని తెలిపారు.మీరు పేపర్ల ముందు టీవీల ముందు కనపడి మాట్లాడితే మంచి పేరు వస్తుందని అని సిఎం మీద చిల్లర మాటలు మాట్లాడుతున్నారు ఒక రాజకీయ అజ్ఞాని మహేశ్వర్ రెడ్డి మీరు అనుకోకుండా ఒకసారి ఎంఎల్ఏ అయ్యారు ఇంకొకసారి ఎంఎల్ఏ గా కావటానికి అవకాశంలేదు అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి అధిష్ఠానంఅధిష్ఠానం నుంచి గట్టి మద్దతు ఉందని తెలిపారు .రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అధిష్టానం నుండి గట్టి మద్దతు ఉందని గ్రహించండి అని అన్నారు.అభద్దపుపు మాట్లాడటం తప్పు మిమ్మల్ని ఎవరునమ్మరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చెబుతున్నారు

మీకు రాజకీయంగా ఏదైనా కోచింగ్ కావాలంటే చెప్పండి

ఇస్తాము లేకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కి రండి కోచింగ్ ఇస్తాము మేశ్వర్ రెడ్డి గుర్తు పెట్టుకో మీ లాంటి వారు చిల్లర మాటలు మాట్లాడితే మీకు సరైన బుద్ధి చెబుతాం మీరు ఇంతక ముందు ఎంఎల్ఏ గా ఎలా గెలిచారో అందరికీ తెలుసు మీ స్థాయికి మించి మాట్లాడుతున్నారు మీ స్థాయి తగ్గ మాటలు మాట్లాడితే మంచిది కాదు అని హెచ్చరించారు.మీకు రాజకీయానికి మంచి అన్నారు.బీజేపి పార్టీ నీ తెలంగాణా లో ఎవరు నమ్మటంలేదు మీ పార్టీ శాసన సభ నాయకుడిని ఎవరు గుర్తు పెట్టుకోటంలేదు ఎందుకంటే కిషన్ రెడ్డిని తొక్కేస్తారు బండి సంజయ్ నీ తొక్కేస్టారు ఈటెల ను తొక్కెస్టారు.ఎందుకంటే తెలంగాణా రాష్టం లో బీజేపి శాసన సభ నాయకుడు ఉన్నాడా నీ ప్రజలు మర్చిపోయారు.చిలక పలుకులు పలికే మహేశ్వర్రెడ్డి మీరు అసలు మాట్లాడకపోతే మంచిది నీకు సిఎం గురించి మాట్లాడే అర్హత లేదు మీకు పొలిటికల్ గా మీకు ఏదైనా కోచింగ్ కావాలన్న మేము ఇస్తాము కాబట్టి మహేశ్వర్ రెడ్డి సిఎం మీద అనుమానాస్పద నాయకుడు మీరు అనుకోకుండా నాయకుడు ఆయుండు కాబట్టి మహేశ్వర్ రెడ్డి మాటలు పట్టించుకోవడం అవసరం లేదు అన్నారు మెట్టు సాయికుమార్ ఫిషరీస్ చైర్మన్

# కరీంనగర్ కలెక్టరేట్‌లో సమావేశ దృశ్యాలు










# భారత విప్లవోద్యమంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాజీ జడ్పీటీసీ చంద్ర అరుణ
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అమరవీరుల సంస్మరణ సభ




**ఇల్లెందు టౌన్ నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:** భారత విప్లవద్యమంలో భూమి, భుక్తి, ఈ దేశం విముక్తికై ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాల వెలుగులో ప్రయాణించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ఇల్లందు పట్టణంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ లో పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ లో అమరుడైన పగడాల వెంకన్న స్తూపం వద్ద అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షత వహించగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన 50 ఏళ్ల కాలంలో సొంత జీవితాలను వదిలిపెట్టి కష్టాలు, కన్నీళ్లు భరిస్తూ జైలు, నిర్బంధాలను ఎదుర్కొని పీడిత ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన విప్లవకారులను దొరలు, భూస్వాములు, గుండాలు హతమార్చారని, అంతే కాకుండా పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వందలాది మంది విప్లవ కారులను పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే రాజకీయాల ఆధీనంలో ఆయుధాలను ఎత్తిపెట్టి ఆత్మరక్షణ పోరాటం కొనసాగించిన కాచనపల్లి అమరవీరులు, ముస్మీ అమరవీరులు, గొందిగూడెంలో బత్తుల వెంకటేశ్వరరావు, చీకటి గండ్ల అడవిలో నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, దొరన్న, లడాయి గడ్డలో ఎల్లన్న, రోళ్లగడ్డలో లింగన్న, మురళి, బక్క చింతలపల్లి లో గణేష్, వీసం బాటన్న, రాయల చంద్రశేఖర్, గుండాల చేతిలో బొర్ర వీరాస్వామి, పాపన్న, ధనుంజయ, తుమ్మలపల్లి హనుమంతరావు, గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, బిక్కుమియా, చంద మంగయ్య, సింగ్ సత్యనారాయణ, బండారి శ్రీను, ఎర్రమళ్ళ ఎర్రయ్య, తుడుం రామయ్య, ముక్తి బిక్షం, బాబు, సజ్జ వీర బ్రహ్మం, పొదెం నరసయ్య, పులుసు వెంకన్న తదితరులు అసువులు బాసారని తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,





**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జీడిమెట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఈనెల 19న శామీర్ పేట్ లోని మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా కోకో, వాలీ బాల్, కబడ్డీ ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించినట్లైతే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. ఈ సంధర్భంగా జిల్లా స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను క్రీడల్లో మరింత రాణించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పీఈటీ మహేష్, స్థానిక నాయకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మరకత గణపతి దేవాలయంలో ముగిసిన దీపావళి నవరాత్రి ఉత్సవాలు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , నవంబర్ 1:** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీ గూడ లో కార్తీక మాసోత్సవాల ఏర్పాట్లు పూర్తిచేసిన ట్లు ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు దీపావళి పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి, లక్ష్మీ కుబేర హెూమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న వారికి ఆర్థిక రుణ బాధలు నివృత్తి లక్ష్మీ కటాక్ష సిద్ధి వ్యాపార అభివృద్ధి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు ప్రతి సోమవారం శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య హర్షిత గురు పరంపర గత మహా స్పటిక శివ లింగానికి భక్తులచే ఏకాదశ రుద్రాభిషేకం రుద్ర హెూమం మహా పూర్ణాహుతి నిర్వహించబడుతుందని తెలిపారు పాల్గొనే భక్తులు గోత్రనామాలతో ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలియపరిచారు . కార్తీక పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉంటాయని అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో సిద్దు భక్తులు పాల్గొన్నార



# ఓటముల నుండి పాఠాలు నేర్చి విజయతీరాలకు చేరాలి

- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు
- మాల్‌లో ముగిసిన ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్
- భట్టు శ్రీనివాస్ కృషిని అభినందించిన పోలీసులు
- టోర్నీ విజేతలకు బహుమతుల ప్రధానం







**ఇబ్రహీంపట్నం, నవంబరు 1 (నవభూమి ప్రతినిధి):** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటముల నుండి పాఠాలు నేర్చుకుని విజయతీరాలకు చేరాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు.

యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాల్ గ్రామంలో నిర్వహించిన మాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 1 ఫైనల్ మ్యాచ్ విజేతలకు ఆయన యాచారం సీఐ శంకర్ కుమార్ తో కలిసి శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించాలని అన్నారు. మద్యం, డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగులు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. చెడుసావాసాలను దరి చేరనివ్వొద్దని ఏదో ఒక నైపుణ్యంతో తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు. మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలంటే క్రీడల వల్లే సాధ్యమవుతుందని, దేహ ధారుఢ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని యువత క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ టోర్నమెంట్ కు ఆర్థికంగా పూర్తి సహాయ సహకారాలు అందించిన బట్టు శ్రీనివాస్ ను అభినందించారు. రూ. 80 వేల పరిశీలకు ఖర్చుతో ఇటువంటి టోర్నమెంట్ను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో యువతకు, గ్రామ ప్రజలకు అనేక సేవలందించే శక్తిని ఆ దేవుడు బట్టు శ్రీనివాస్ కు ప్రసాదించాలని కోరారు. యాచారం సీఐ శంకర్ కుమార్ మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లో ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. టోర్నమెంట్ నిర్వహణకు ముందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు బట్టు శ్రీనివాసును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, విహెచ్ పీఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, కాంగ్రెస్ నాయకులు గుడుగుంట్ల రమేష్, గొల్లపల్లి వెంకటేష్, హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజర్ చిన్నోల శ్రీకాంత్, చెలిమల బాలకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామూహిక

# మరుగుదొడ్ల నిర్మాణం నిర్మాణానికి గ్రహణం పట్టుకుంది




**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవ భూమి ప్రతినిధి–** ప్రజలు ప్రయాణికులు రద్దీగా ఉండే ప్రదేశాల్లో జిహెచ్ఎంసి సామూహిక మరుగుదొడ్లను నిర్మాణాన్ని చేపట్టింది ఈ పనులు పూర్తయిన ప్రారంభానికి నోచుకోలేదు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి ఇంకా బిల్లుల చెల్లింపుల విషయంలో పేచి రావడంతో పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి తద్వారా ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు బీపీ షుగర్ రోగులతో పాటు మహిళలు పిల్లలు మరుగుదొడ్డి లేక అనేక రకాల అవస్థలు పడుతున్నారు కోట్లది రూపాయలు వెచ్చించి మరుగుదొడ్ల నిర్మిస్తే ప్రజాదనం దుర్వినియోగం అయింది తప్ప ఏమాత్రం ఉపయోగం లో లేకుండా పోయింది కాబట్టి జిహెచ్ఎంసి అధికారులు ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లక

పనులను పూర్తి చేసి త్వరితగతిన ప్రారంభించారని ప్రయాణికుల అవస్థలను తీర్చాలని కోరుతున్నారు ఇంజనీరింగ్ అధికారుల తీరుతో కాంట్రాక్టర్ల గ్రేటర్ హైదరాబాదులో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా సామూహిక మరుగుదొడ్లు కార్యక్రమం ఒకటి ఈ మరుగుదొడ్లు నాంపల్లిలోని ఏసీ గాడ్స్ మాసబ్ ట్యాంక్ లకిడికపూల్ బంజారాహిల్స్ మెహదీపట్నం మల్లేపల్లి నాంపల్లి బజార్ ఘాట్ తదితర ప్రాంతాల్లో మరుగుదొడ్లను నిర్మించారు ఈ మరుగుదొడ్లు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది సులబ్ కాంప్లెక్స్ నిర్వాహకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు మూత్ర విసర్జనకు పది రూపాయల చొప్పున తీసుకుంటున్నారు ఇదేమని ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నారు ఇక సులబ్ కాంప్లెక్స్ లతో కాంట్రాక్టర్లు బిల్లులు వసూలు గాక 12సర్కిల్ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యపు వైఖరి లంచగొండితనం వంటి సమస్యలతో అభివృద్ధి పనులు ఆటకెక్కాయి కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్ల నిర్మాణంలో జరుగుతున్న కుంభకోణాలపై విచారణ జరపాలని కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ విభాగం అధికారులు వైఖరితో ప్రజలు అవస్థలు పడుతున్నారు ఈ సమస్య మరింత జటిలం కాకుండా వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

# ఇందిరాగాంధీ ఆశయ సాధన కై కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలి,



**కుత్బుల్లాపూర్ నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** భారతీయ మహిళా శక్తికి ధైర్య సాహసాలకు ప్రతీక దురదనం జమీందారీ వ్యవస్థను అంతం చేసిన ధీశాలి హరిత విప్లవంతో పంటలు ఉత్పత్తిని పెంచిన అన్నపూర్ణ గరీబీ హటావో తో పేదరికాన్ని అసమానతల్ని తగ్గించిన మహానేత అలీన విధానమే అనుబాంబు పరీక్షను చేపట్టిన ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఎఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో 18 డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ సత్తిరెడ్డి, ఆగం శంకర్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్ జీతయ్య, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, వీరబాబు, మధుసూదన్ రెడ్డి, కృష్ణంరాజు, గంగాధర్, శ్రీనివాస్, శరత్, ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోంగుల నవీన్, యువజన కాంగ్రెస్ లీడర్ విష్ణు, రఫియా బేగమ్, భిక్షాన, మల్లికార్జున్, వర్మ రాజు, లోకానందం, కోటేశ్వరి, హరినాయక్, నవీన, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కూకట్‌పల్లి సిఐ ముత్తుకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పిడికిటి గోపాల్ చౌదరి



**కూకట్ పల్లి, నవంబర్ 01, (నవభూమి ప్రతినిధి) :** దీపావళీ పండుగ ను పురస్కరించుకొని శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు, శ్రీధర్ చారి లు కూకట్ పల్లి సిఐ ముత్తు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముత్తు కు పండగ శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానం చేశారు.

## నేడే కొంపల్లిలో కులగణన సమావేశం





**కుత్బుల్లాపూర్, నవంబర్ 1: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముఖ్య నాయకులు. కుల సంఘాల పెద్దలతో సమావేశం రేపు మధ్యాహ్నం 2:00 గంటలకు కొంపల్లి లో సినీ ప్లానెట్ వెనుక కే వి ఆర్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల పెద్దలు అనుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని భూపతి రెడ్డి కోరారు

## నేడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బీసీ కులగణన సన్నాహక సమావేశం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రేపు కొంపల్లి కేవిఆర్ గార్డ్ న్ లో మధ్యాహ్నం 2 గంటలకు కుల గణన సన్నాహక సమావేశనికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు ఈ కార్యక్రమంలో కుల సంఘల నేతలు రావాలనీ కోరారు.

## నిజాంపేట్‌లో ఏఐటియుసి
# 105వ ఆవిర్భావ వేడుకలు



**కుత్బుల్లాపూర్ , నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవం నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ హాజరై ఏఐటీయూసీజెండాఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఏర్పడి 105 సంవత్సరల నుండి అనేక కార్మిక, కర్షక, రైతు, ప్రజా పోరాటాలు చేసి తెచ్చుకున్న 44 చట్టాలను, ప్రస్తుత ప్రభుత్వం దానిని 4 లేబర్ కోడ్లుగా విభజించడం అన్యాయం అని అన్నారు.కనుక కోల్పోయిన చట్టాలను సాదించాలి. అలాగే కార్మిక వెతిరేకంగా 4 లేబర్ కోడలను వెంటనే



రద్దు చేయాలని, రైతు వెతిరేకంగా చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమించాలని అన్నారు. భవిషయ్యత్తు పోరాటాల ద్వారానే భారత దేశంలో కార్మిక రాజ్య స్థాపన కొరకు పోరాటం తప్ప మరో మార్గం లేదు. అందుకే మన మందరం కలసి కట్టుగా పని చేస్తూ ఉద్యమాల నిర్మాణం చేదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశీ. యాదయ్య, వాసు, భాగ్యమ్మ, సత్యమ్మ, నాగమణి, మల్లయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

## పాడి రైతులు ఉచిత పశువైద్య
# శిబిరాలను వినియోగించుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 2210 ఉచిత పశువైద్య గర్భకోశ శిబిరాలు
- అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు







**హైదరాబాద్, నవంబర్ 1 , నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో పాడి రైతులు పాల ఉత్పత్తిలో గణనీయ ప్రగతిని సాధించారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ అన్నారు. శుక్రవారం సచివాలయంలో "ఉచిత పశువైద్య శిభిరాలు విడుదల సందర్భంగా రాష్ట్రంలో పాడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నదని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి 2024-25 బడ్జెట్ లో 1980 కోట్లు రూపాయలు పశు సంవర్ధక శాఖ కు ప్రత్యేకంగా కేటాయించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రీయ గోకుల్ మిషన్" సహకారంతో, రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 2210 ఉచిత పశువైద్య గర్భకోశ శిభిరాలు అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వైద్య శిభిరాలలో దీర్ఘకాలికంగా ఎదకు రాకుండా గర్భం దాల్చని పశువులను గుర్తించి, వాటికి తగు చికిత్స చేయడం, ఎదలో వున్న పశువులలో కృత్రిమ గర్భధారణలు చేయడం, చూడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్ ఇంజెక్షన్లు, పాడి పశువులలో పాలదిగుబడి పెంచడానికి ఖనిజ లవణమిశ్రమాలు అందించడం, ఇతర చికిత్సలు చేయడం జరుతుందని ఆయన అన్నారు.

ఇవేకాకుండా 300 ఎంపిక చేసిన గ్రామాలలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన, పాడిపశువులలో పాల దిగుబడి పోటీలు నిర్వహించి రైతులకు కృత్రిమ గర్భధారణపై, అధిక పాల దిగుబడినిచ్చే మేలుజాతి పాడిపశువులపైన అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాడిపశువుల పెంపకంలో పునరుత్పత్తి యాజమాన్యం అతి ముఖ్యమైనదని, పశువు ఈనిన తరువాత 2.5 నుంచి 3 నెలలో ఎదకు వచ్చి గర్భం దాల్చినట్లైతే రైతు సంవత్సరానికి ఒక దూడను పొంది తన పాడిని త్వరితగతిన అభివృద్ధి చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

ఇందుకోసం శాస్త్రీయ పోషణ అవలంబించడం (దాణాతో పాటు ఖనిజ లవణ మిశ్రమం అందించడం), యాజమాన్యంలో భాగంగా సరియైన సమయంలో ఎదను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించడం, 2-3 నెలలో చూడినిర్ధారణ చేయడం అనేవి అతి ముఖ్యమైనవని, రైతు ఒక ఎదను గుర్తించకపోతే సుమరు రూ.2000-3000 వరకు నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు.

చూలు నిలువక మళ్ళీ మళ్ళీ ఎదకు వచ్చే పశువులలోని గర్భకోశ వ్యాధులకు కూడా సకాలంలో చికిత్స చేపించడం ఆవశ్యకంమని, అలా చేయకపోతే పాడిపశువులు గొడ్డు పోయి పునరుత్పత్తికి పనికి రాకుండా అవుతాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత పశువైద్య గర్భకోశ శిభిరాలు, దూడల ప్రదర్శన, పాడిపశువులలో పాల దిగుబడి పోటీలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు సమీప గోపాలమిత్ర/పశువైద్య పశు వైద్యాధికారి, కార్యనిర్వహణాధికారి, ఉమ్మడి జిల్లాపశుగణాభివృద్ధి సంస్థవారిని సంప్రదించగలరని ఆయన అన్నారు.

# నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పట్నం తెదేపా నేతలు



**ఇబ్రహీంపట్నం, నవంబరు 1 (నవభూమి ప్రతినిధి):** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు నన్నూరి నర్సిరెడ్డి కి ఇబ్రహీంపట్నం తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని ఆయన నివాసంలో నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు అబ్దుల్ లతీఫ్ లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాద సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కి ఎల్లవేళలా సేవ చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సాదించుకున్న నర్సి రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపినట్లు వివరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు ఎన్ని కష్టాలు ఒచ్చిన పార్టీని వదలకుండా గట్టిగ నిలబెట్టారని, ఇలాంటి నాయకులకు నా మద్దత్తు ఎప్పుడు ఉంటుందని చెప్పారన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తూ ఉన్నతమైన పదవిని చేపట్టే ఆయనకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని వివరించారు.

# వాకర్స్ టీ షర్టు అందజేసిన రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** దీపావళి పండుగ సందర్భంగా ఈరోజు సంధ్య ప్లెజీ ఎంటర్ ప్రైజ్ చౌదరి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి చేతుల మీదుగా వాకర్లకు టి షర్ట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబ్ మురలీకృష్ణ నరసింహ సలీం బురాన్ సాధర్ సంతోష్ రామకృష్ణ కి ఇవ్వడం జరిగింది.

# దీపావళి పూజలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారంలొ దీపావళి పండుగ సందర్భముగా సూరారంలొ చౌదరి సంధ్య ఫ్లెక్స్ ఫ్యాక్టరీలో పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురలీకృష్ణ నరసింహ సిద్ధిరాములు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికలు పూర్తయ్యే వరకు

# ఇన్చార్జులు నియోజకవర్గాలను వదలొద్దు

- జార్కండ్ లో కాంగ్రెస్ కూటమి గెలుపు ఖాయం
- సమావేశంలో జార్కండ్ ఇంచార్జ్, స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు












**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి** అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు జార?ండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి వచ్చిన ఇన్చార్జీలు నియోజకవర్గాన్ని వదిలి పెట్టవద్దని జార?ండ్ ఎన్నికల ఇన్చార్జ్, స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో ఏర్పాటు చేసిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, జార?ండ్ పీసీసీ నేతలు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా జార?ండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి సేవ చేసే అవకాశం కల్పించినందుకు సమావేశానికి హాజరైన ఎఐసిసి జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ తోపాటు ఏఐసిసి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశానికి హాజరైన నేతలు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జార?ండ్ రాష్ట్ర ఎన్నికల్లో సీనియర్ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపు రామ్ గడ్, బొకోరో అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు సైతం తాను తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి రాగానే జార?ండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు, రాష్ట్రంలోని 90 శాతం కాంగ్రెస్ సీనియర్ పెద్దలతో సంప్రదింపులు జరిపినట్టు తెలిపారు. వీరితోపాటు పోటీ చేస్తున్న అభ్యర్థులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ నేతలతోనూ సమావేశమైనట్టు వెల్లడించారు. స్థానికంగా కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సహంతో ఉన్నారని , రామ్ గడ్, బొకోరో రెండు స్థానాలు ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరుతామని వారంతా గొప్ప ఉత్సాహంలో ఉన్నారని వివరించారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విస్తృతంగా, సరైన పద్ధతుల్లో ప్రచారం నిర్వహించాలని, సోషల్ మీడియాను మరింత విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని సమావేశంలో పార్టీ నేతలకు సూచించారు.

అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నేతలు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ నేతలు ఇతర నాయకులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలోనే మకాం వేయాలని తెలిపారు. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరితోను, కాంగ్రెస్ కూటమిలోని ఇతర నేతలతోనూ చర్చించాలని వారంతా ప్రచారంలో పాల్గొనేలా అవసరమైన చర్యలు వెను వెంటనే చేపట్టాలన్నారు.

తాము పరిశీలకులుగా స్థానిక నేతలు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాం, మా బాధ్యతగా ఏ కార్యక్రమం నిర్వహించాలంటే ఆ కార్యక్రమం చేపట్టేందుకు సర్వదా సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు.

దేశంలో తిరిగి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చేందుకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ప్రయత్నిస్తుందని మనందరికీ తెలుసని అన్నారు. ఎఐసిసి సెక్రటరీ జనరల్ కేసీ వేణుగోపాల్ గారు దేశంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు అని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన కేరళ నుంచి శ్రీనగర్ వరకు ఒక్కో రోజు ఒక్కో రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తున్నారని, నిన్నటి రోజు దీపావళి పండుగ అయినప్పటికీ వారు తెలంగాణలో సమావేశం నిర్వహించిన విషయాన్ని సమావేశానికి హాజరైన నేతలకు గుర్తు చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పెద్దలు చేస్తున్న శ్రమను స్ఫూర్తిగా తీసుకొని వారి కన్నా ఎక్కువగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉద్బోధించారు. జార?ండ్లో కాంగ్రెస్ కూటమి గెలిస్తే మనమంతా గెలిచినట్టేనని, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ తో పాటు ఇతర అనుబంధ విభాగాలను వెను వెంటనే సమావేశపరచి ఎన్నికల పనిలో నిమగ్నం అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ వార్ రూం నుంచి సమాచారం అందగానే ఆ సందేశాన్ని తీసుకొని నియోజకవర్గాల్లో వెంటనే అమలు చేస్తే కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు సునాయాసం అవుతుంది అన్నారు. ఎన్నికలు పూర్తయ్య వరకు తాను జార?ండ్ లోనే మకాం వేస్తానని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పెద్దలు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమావేశానికి హాజరైన నేతలకు భరోసా ఇచ్చారు.

**మేనిఫెస్టో పై కసరత్తు**

జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి విడుదల చేయాల్సిన మేనిఫెస్టో పై శుక్రవారం సాయంత్రం రాంచీలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీచేసి వేణుగోపాల్, ఎన్నికల ఇంచార్జ్ భట్టి విక్రమార్క , ఝూర?ండ్ పిసిసి అధ్యక్షుడు కేశవ్ మహతో కమలేష్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు గులాం అహమద్ మీర్ సాబ్ , గౌరవ్ , బి కే హరీప్రసాద్ ,గులాం అహమద్ మీర్ , ఎలెక్షన్ ఇన్చార్జి రామేశ్వర రావు తదితరులు మేనిఫెస్టో అంశాలను కూలంకషంగా చర్చించారు.



## గార్మీ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్–నవభూమి:** రోడామేస్త్రి నగర్‌లో కాంగ్రెస్ నాయకుడు జహంగీర్ భాయ్ ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మి షరీఫ్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పున: నిర్మాణం కొరకు శంకుస్థాపన మహోత్సవం




**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్ పరిధిలో శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఆలయ పున: నిర్మాణం కొరకు శంకుస్థాపన మహోత్సవ ఆహ్వాన పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

## అంబేద్కర్ నగర్ బస్తీ దవాఖానాలో షార్ట్ సర్క్యూట్: ఫర్నీచర్ దగ్ధం: పరిశీలించిన రావుల శేషగిరి,

**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ నగర్ లోని బస్తీ దవఖానలో షార్ట్ సర్క్యూట్ సందర్భంగా హాస్పిటల్ ను సందర్శించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి బస్తీ వాసులు.







# సమగ్ర సర్వేపై అల్వాల్లో శిక్షణ తరగతులు

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , నవంబర్ 1 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై శిక్షణ కార్యక్రమము నిర్వహించిన అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తోట పెంట రెడ్డి గార్డెన్ పంజాబ్ కమ్యూనిటీ హాల్లో జరిగిన శిక్షణ తరగతులు ఆయన పాల్గొని వివరాలు తెలియజేశారు . కార్యక్రమంలో ఎంటమాలజిస్ట్ ఎస్ ఎఫ్ ఏ లు పొదుపు సంఘాల మరియు ఆశా వర్కర్ల కు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహన శిక్షణ కల్పించారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 6 నుండి ఈ సర్వే కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఇంటికి పోయి వారి వివరాలను సేకరించాలని మొదట విడతలో కేటాయించిన ప్రతి కుటుంబం వద్దకు వెళ్లి వారి వివరాలను సేకరించి ఇంటికి స్టిక్కర్ అతికించాలని ,అన్ని వివరాల సర్టిఫికెట్లను రెండవ విడతలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు ,వారి ఇంటి సమగ్ర విచారణ వివరాలను జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకంలో సూచించిన ప్రకారము పొరపాటు లేకుండా నమోదు చేయాలని వారికి అవగాహన కల్పించారు. సూపర్వైజర్లు వారి అండగా ఉండి మార్గదర్శకం చేయాలని అలసత్వం ఉండకూడదు అని, లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలియపరిచారు. ఈ అవగాహన సమావేశంలో ఈ ఈ శ్రీకాంతి,ఏఎంసీ నరసింహ రెడ్డి, పిఓ మధుసూదన్ ,ఏఈలు రవళి, వరుణ్ దేవ్, లలిత్ కుమార్ పాల్గొన్నారు.











# ఏఐటీయుసి 105వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

- నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడుదాం-కార్మిక వర్గ ఐక్య వర్ధిల్లా
- రాష్ట్ర ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ నరసింహ



**కుత్బుల్లాపూర్, నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** ఐటియుసి 105 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ వద్ద వైభవంగా పతాకావిష్కరణ చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసింహ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 న బొంబాయిలో స్వాతంత్రం కంటే ముందే ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని , కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కులకై కార్మిక చట్టాలపై పోరాడిన చరిత్ర కలిగి , నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై , పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా విభజించి హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మికులంతా ఏకతాటిపై నడిచి ఐక్య పోరాటాలతో సమాధానం చెప్పాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో ముందుకెళ్లాలని శ్రమ చేసే ప్రతి కార్మికుని వద్దకు మన జెండా అండగా ఉంటుందని తెలియజేశారుకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ , అధ్యక్షులు కే స్వామి మాట్లాడుతూ హమాలి కార్మికుల కూడా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని , ఆటో కార్మికులకు 12 వేల రూపాయల హామీని నెరవేర్చాలని , భవన నిర్మాణం కార్మికులకు మౌలిక వసతులతో కూడిన శాశ్వత అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది

ఐడిపిఎల్, గాంధీనగర్, రంగారెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కమాన్, జగద్గిరిగుట్ట, రాంకీ పైప్ లైన్ రోడ్, శ్రీనివాస్ నగర్ , దుండిగల్, జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతాలలో ఉన్న యూనియన్ లయందు జండాలను ఎగరవేయడం జరిగింది ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే యేసు రత్నం, మాజీ కౌన్సిలర్ పి నరసయ్య, జిల్లా మున్సిపల్ సంగం అధ్యక్షులు రాములు, భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగప్ప, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుంకిరెడ్డి, నరసింహారెడ్డి, గురువారెడ్డి, బోనాల కనకయ్య, ముసలయ్య, సామ్యూల్, రాజ్ కుమార్, సోమయ్య, బాలాజీ, సాయిలు, ఏఐటీయూసీ సభ్యులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఏక్ దియా సంవిధాన్ కే లియే"



**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** దీపావళి సందర్భంగా జార?ండ్ రాష్ట్రంలో వార్ రూమ్ సభ్యులతో కలిసి దీపం వెలిగిస్తూ రాజ్యంగా పీఠికను చూపిస్తూ చీకటి మీద అంతిమంగా వెలుగే జయిస్తుంది అని రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా ఐక్యంగా కృషి చేయాలని పిలిపునిచిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు

## దీపావళి పండుగ రోజు టపాకాయలు కాలుస్తూ పలువురికి గాయాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** దీపావళి పండుగ రోజు టపాకాయలు కాలుస్తూ పలువురు గాయాల పాలు అయినారు ఈ జతగాత్రులు మేదిపట్నంలోని సరోజిని నాయుడు కంటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రి చేరిన వారిలో పాటు నగరవాసులతోపాటు జిల్లాలకు చెందిన జిల్లాలకు చెందిన వారు ఉన్నారు. సుమారు 50 మంది శతగాత్రులు సరోజిని నాయుడు చికిత్సలు పొందుతున్నారు కంటికి గాయాలు అయినవారే అత్యధికంగా ఉన్నారు. ఎవరికి తీవ్ర గాయాలు డాక్టర్ సూపరిండెంట్ మోదిని చెప్పారు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు త్వరలోనే వీరందరూ డిశ్చార్జి అవుతారని తెలిపారు చత్రసికిత్సలు చేసే చేసే అవకాశం ఎవరికీ లేదని ఆమె చెప్పారు ఈసారి గత ఏడాదితో పోలిస్తే ఈసారి బాధితుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు ఆమె తెలిపారు ముగ్గురు మైనర్లు చికిత్స పొందుతున్నారని వీరికి ఆమె తెలిపారు

















# విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం గేట్లు తొలగించాలి

- ప్రజల సందర్శనానికి అనుమతించాలి
- అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , నవంబర్ 1:** విశ్వరత్న నవభారత నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద గేట్లు తొలగించి అంబేద్కర్ అభిమానులకు ప్రజలకు వెంటనే సందర్శన ఏర్పాటు చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు డిమాండ్ చేశారు . ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం 125 అడుగుల ఎత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని 2014 ప్రకటించింది. ఆలస్యంగా నైనా 2023 ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం విగ్రహాన్ని ఆవిష్కరించింది . ప్రపంచంలో అతిపెద్ద ఎత్తైన విగ్రహంగా పేరు పొందింది . విగ్రహం ఏర్పాటుతోపాటు అంబేద్కర్ జీవిత విశేషాలు తెలపడానికి ఫోటో ఎగ్జిబిషన్ మరియు థియేటర్లో ఏర్పాటు చేసినా ప్రారంభం తర్వాత గేట్లు మూసి వేశారు . ఆ తర్వాత కొద్ది రోజులకే ఎన్నికల కోడ్ రావడం ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని కానీ కొత్త ప్రభుత్వం దళిత డిక్లరేషన్లు చేసిన అధికారం కొచ్చిన తర్వాత ఏమి చెయ్యట్లేదు అని విమర్శించారు . తెలంగాణ రాజధాని హైదరాబాదు నడిబొడ్డులో సచివాలయం పక్కనే ఉన్న విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చూడటానికి వేల కొద్ది ప్రజలు వచ్చి లుంబిని పార్కు , ఎన్టీఆర్ పార్కు తోపాటు అంబేద్కర్ విగ్రహాన్ని చూడడానికి ప్రతిరోజు సందర్శకులు వస్తున్నారు . ప్రతి ఒక్కరు బయటనే నిలబడి సెల్ఫీ ఫోటోలు తీసుకుని వెళ్తున్నారని అస శ్రీరాములు వివరించారు . ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కూడా అంబేద్కర్ విగ్రహాన్ని చూడడానికి వచ్చి దగ్గరగా చూడలేకపోతున్నామని ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వాన్ని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ గేట్లు తెరిచి ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేయకపోవడం పట్ల అస శ్రీరాములు వాపోయారు . ఇటీవల కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన అథ్లెట్ శ్రీనివాస్ కోలార్ నుండి నాగపూర్ లోని దీక్ష భూమి కి సైకిల్ యాత్ర చేస్తూ మార్గమధ్యంలో హైదరాబాద్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం సందర్శించారాని శ్రీనివాస్ కూడా గేటు బయట నుండి సెల్ఫీ ఫోటో తీసుకున్నారని వివరించారు.



ఎంతో గొప్ప ఆశయంతో ఏర్పాటుచేసిన విగ్రహం చుట్టూ కంచి వేయడంతో సందర్శకులు ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న గేట్లను తెరిచి ప్రజల సందర్శన ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు విజ్ఞప్తి చేశారు

# ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ , నవంబర్ 1(నవభూమి ప్రతినిధి )** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయమన్నారు. యువత ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి వ్యవహారపరంగా ఎలా ఉండాలో ఇందిరా గాంధీ ఆదర్శమని తెలిపారు. అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈదేశ యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం జాతీయ భావం ,అభివృద్ధి పెదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలని కొనియాడారు. అత్యధిక కాలం ప్రధానిగా చేసిన ఇందిరా గాంధీ కి కుత్బుల్లాపూర్ ప్రజల పక్షాన ఘన నివాళులు అర్పిస్తూన్నమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ ఐలయ్య గౌడ్ రషీద్ బేక్, జయరాం,బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, ఖాజా భాయ్, పాల కృష్ణ



లాల్, మహమ్మద్ షాకీర్, బాలప్ప ,రామిరెడ్డి, జలీల్ భాయ్, తోకల శ్రీను ,మల్లం శ్రీను, బలరాం, వెంకటేశ్వర్ రెడ్డి ,రాజేశం గౌడ్, నాగరాజు,జనార్ధన్, బండారు నారాయణ, ధర్మారావు ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తుకారం తదితరులు పాల్గొన్నారు.



# ఝార్కండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం





**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాంచీ కి చేరుకున్న ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కె సి వేణుగోపాల్ కు స్వాగతం పలికిన ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఏఐసీసీ సీనియర్ ప్రతినిధి, స్టార్ కాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. స్వాగతం పలికిన వారిలో ఝార?ండ్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి గులాం అహ్మద్ , ఎన్నికల వార్ రూమ్ చైర్మన్ సంతోష్ ఖోల?ంద తదితరులు ఉన్నారు

# యాదగిరిగుట్టలో గిరి ప్రదర్శన




**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు యాదగిరిగుట్ట లో గిరి ప్రదర్శన జరిగింది. ఈ గిరి ప్రదర్శనకు వందలాదిమంది నారసింహ భక్తులు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు ఇతర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# జార్కండ్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలితో ప్రత్యేక ముద్రను వేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క






**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తరహాలోనే కాంగ్రెస్ - ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న వైనం సామాన్యులు,చిరు వ్యాపారులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్-ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడితే అందించే సంక్షేమ,ఉపాధి అవకాశాలను వారికి వివరిస్తున్న భట్టి విక్రమార్క గారు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు పక్కనున్న టీ షాప్ లో టీ తాగుతూ.. అక్కడివారితో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

# నిజాంపేట్ మునిసిపల్ కమిషనర్‌ని కలిసిన డిప్యూటీ మేయర్





**కుత్బుల్లాపూర్ నవంబర్ 1: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో నూతనంగా పదివి చేపట్టిన నిజాంపేట్ మునిసిపల్ కమీషనర్ ఎండి.సాబీర్ అలీ గారిని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, పాల్గొన్నారు.

# నిజాం నుండి హైదరాబాద్ విముక్తి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్




**అల్వాల్, నవభూమి ప్రతినిధి , నవంబర్ 1 :** జాతీయ ఐక్యత గురించి చాటిన మహనీయుడు, నిజాం నుండి హైదరాబాదును విముక్తి చేసిన ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రముఖ యోగా గురువు, సామాజిక సంఘ సేవకులు భోగ విష్ణుమూర్తి తెలిపారు. నవంబర్ 1 జాతీయ ఐక్యత దినోత్సవం.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన గో సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో పాద యాత్ర మరియు సైకిల్ ర్యాలి నిర్వహించారు. అల్వాల్ పట్టణంలోని విబిఅర్ గార్డెన్ నుండి సిటిజెన్ కాలని మీదుగా హెచంటి పార్క్ వరకు , సర్దార్ వల్లభ్ భాయి పటేల్ యొక్క దేశ భక్తి, నీతి, నిజాయితీ, ధైర్య సాహసాలను చాటుతూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని.. ప్రతిరోజు యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. శ్వాస మీద ధ్యాస కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి అర్ధగంట పాటు విబిఆర్ గార్డెన్ లో ఉచితంగా యోగా శిక్షణ జరుగుతుందని, ఆసక్తి గలవారు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రావు, శంకర్ గౌడ్, రాజు, జగన్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్, దేవేందర్ రెడ్డి, రాంగోపాల్, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్, కేశవరావు, సుదీప్, పాల్గొన్నారు

# మధుయాష్కి గౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గోపాల్ ముదిరాజ్

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** రోజు దీపావళి పండుగ సందర్భంగా చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ సుబ్బురు సందీప్ కుమార్ టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# కెఎం ప్రతాప్‌కు దీపావళి శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** దీపావళి పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,కె ఎం .యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలను తెలియజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి తదితరులు.

# దుండిగల్‌లో కులగణ సమగ్ర సర్వే ప్రారంభం





**కుత్బుల్లాపూర్ నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉ రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు, మరియు స్పెషల్ ఆఫీసర్ బాబు మోసెస్ , ప్రారంభించారు, ఈ సర్వే నందు మున్సిపాలిటీనీ 239 ఏన్యూ మరేటర్ బ్లాక్ కులుగా చేయడం జరిగింది, 10 ఏన్యూ మరేటర్ లకు ఒక సూపర్వైజర్ మొత్తం 24 మంది సూపర్వైజర్లు నియమించడం జరిగింది, ఈరోజు నుండి ఇండ్ల జాబితా సర్వే ను ఇంటింటికి వెళ్లి వివరాలు తీసుకొని ఆ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కర్ అంటించే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ గారు మరియు స్పెషల్ ఆఫీసర్ గారు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సునంద గారు మరియు సూపర్వైజర్లు, ఏన్యూ మరేటర్స్, పాల్గొన్నారు

# 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి: జిల్లా కలెక్టరు

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 01:** నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు చెందిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు, అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలను నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 1:(నవభూమి ప్రతినిధి)** ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి రేపు ఉదయము కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది . ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరం ను వినియోగించుకోవాలనీ సొంటి పున్నారెడ్డి కోరారు.

# ప్రజావాణి కార్యక్రమం



**హైదరాబాద్, నవంబర్ 1, నవ భూమి ప్రతినిధి-** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 384 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 255, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 60, విద్యుత్ శాఖ కు సంబంధించి 24, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 15, ఇతర శాఖలకు సంబంధించి 31, దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# కేరళ రాష్ట్రంలోని వాయినాడ్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ జలీల్



**ఖైరతాబాద్, నవంబరు 01 (నవభూమి ప్రతినిధి),-** ముస్లింలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక , విద్యా రంగాలలో హక్కుల కోసం నవరంంగ్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ వెల్లడి.కేరళ రాష్ట్రంలోని వాయినాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. జాతీయ పార్టీ అయిన నవరంగ్ పార్టీకి గ్లాసు గుర్తును కేటాయించాలని ఆయన కోరారు. భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎంపీ, ఎమ్మెల్యేల నియోజవర్గాలకు మా పార్టీ అభ్యర్థులను పోటీలో పెడతామని షేక్ జలీల్ అన్నారు. ప్రస్తుతం వాయనాడ్ పోటీ చేస్తున్న నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గ్లాస్ గుర్తుకు ఓట్లు వేయవలసినదిగా జలీల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో ముస్లింలకు గతంలో 10 శాతం రిజర్వేషన్ ఉందని ఆ తర్వాత 4 శాతానికి తగ్గించటం జరిగిందని జలీల్ అన్నారు. రాజకీయ ఆర్థిక సామాజిక విద్య రంగాలలో 12 శాతం రిజర్వేషన్ ముస్లింలకు కల్పించాలని దీని సాధన కోసం ముస్లింలందరూ ఐక్యంగా ఉండాలని జలీల్ విజ్ఞప్తి చేశారు. ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారి హక్కుల కోసం నవరంగ్ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని ఆయన అన్నారు.

# అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటిన క్రీడాకారిణిని అభినందించిన సీపీ

**ఖమ్మం (క్రైం ), నవభూమి, నవంబర్ 1 :** ఇటీవల గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హెూంగార్డు రహీమ్ కుమార్తె షేక్.ఆఫ్రిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన ఆఫ్రిన్ ను అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్.ఆఫ్రిన్ గతంలో హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ లో జరిగిన 10వ తెలంగాణ...

# ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సీఎంకు కృతజ్ఞతలు

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, వివిధ సంక్షేమ విభాగాల సెక్రటరీలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** దీపావళి కానుకగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాల్లో డైట్ ఛార్జీలను పెంచిన ప్రజా ప్రభుత్వం. డైట్ చార్జీల పెంపు విషయంలో కమిటీ ప్రతిపాదనను యథావిధిగా అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన అధికారులు. విద్యార్థులకు పోషకాహారం అందేలా డైట్ లో మార్పులు, చేర్పులు చేయాలని అధికారులకు సూచించిన సీఎం. పది రోజుల్లో కొత్త డైట్ ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన సీఎం. పెంచిన డైట్, కాస్మోటిక్ ఛార్జీలతో 7,65,705 మంది విద్యార్థులకు చేకూరనున్న ప్రయోజనం.

# దోభీఘాట్‌ను పునరుద్ధరించాలని లేకుంటే రజకులతో కలిసి ధర్నా చేస్తా హెచ్చరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లో గల జ్యోతి నగర్ 856 సర్వే నంబర్ లో గల దోబిఘాట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం మల్కాజిగిరి తహసిల్దార్ కలసి పరిస్థితుల్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వివరించారు తహసిల్దార్ సీతారాం తో రజక సంఘం ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సమావేశమైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1985 నుండి2021వ సంవత్సరం వరకు రజకులు తమ కులవృత్తిని జ్యోతి నగర్ ధోబిఘాట్ లో కొనసాగించారు, అయితే శిధిలావస్థకు చేరిన దోబిఘాట్ ను అన్ని సౌకర్యాలతో పునరుద్ధరిస్తామని జిహెచ్ఎంసి అధికారులు దోభిఘాట్ ను కూల్చడం జరిగిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు తొందరలోనే జ్యోతి నగర్ లో రజకుల దోబీఘాట్ నిర్మించాలని లేకుంటే తానే ధర్నాకు దిగుతానని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ జన్మ దిన వేడుకలు

**జూలూరుపాడు,నవంబర్ 01(నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రానికి చెందిన బి జె పి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు, దిశ దిన పత్రిక మండల పాత్రికేయులు మాదినేని సతీష్ జన్మ దిన వేడుకలు బంధుమిత్రులు,అయ్యప్ప స్వాముల సమక్షంలో శుక్రవారం కోట మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు.తన మామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రంగారావు కేక్ కోసి తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.

# రేపు చేకూరి కాశయ్య, ఎస్వి నారాయణరావు విగ్రహాల ఆవిష్కరణ



**ఖమ్మం రూరల్, నవభూమి, నవంబర్ 1:** మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ప్రముఖ రాజకీయ వెత్త చేకూరి కాశయ్య, ఎస్వి నారాయణరావు గార్ల విగ్రహాల ఆవిష్కరణ ఈనెల 3వ తేదీన మద్యాహ్నాం 3 గంటలకు జరుగుతుందని చేకూరి ఫౌండేషన్ చైర్మన్ గంగవరపు శంకరయ్య, సెక్రటరీ సత్యనారాయణ ప్రసాద్, డైరక్టర్ జీవీ రమణరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండంలోని గురుదక్షిణ ఫౌండేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో వారు మాట్లాడారు. ఆదివారం మాద్యాహ్నాం విగ్రహాల ఆవిష్కరణలతో పాటు, దుగ్గినేని రామారావు భవన్ ప్రారంభోత్సవం సైతం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో పాటు ఎంపీలు, రామసహాయం రఘురామరెడ్డి, వద్దిరాజు రవించంద్ర, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఎమ్మెలేల్యేలు, వివిధ పార్టీల నాయకులు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు గాను చేకూరి అభిమానులు, ఇతర ప్రజలు భారీగా తరలిరావాలని వారు కోరారు.

# వైరా నియోజకవర్గ సేవాదళ్ కార్యదర్శిగా కాసిమళ్ళ



**జూలూరుపాడు,నవంబర్ 01(నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రం న్యూ కాలనీ కి చెందిన కాసిమళ్ళ రజిని బాబు ను వైరా నియోజక వర్గ కాంగ్రెస్ అనుబంధ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి కొదుమూరు దయాకర్ నియమించారు. నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందించారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎం పి టి సి దుద్దుకూరి మధుసూదన్ రావు,జిల్లా సేవాదళ్ కార్య దర్శి కొదుమూరి కోటేశ్వరరావు,అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ బి బ్లాక్ అధ్యక్షులు,మాజీ ఎం పి టి సి చాపలమడుగు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు,పోతురాజు నాగరాజు,బుంగా శ్రీనివాస్,మండల సేవాదళ్ కార్య దర్శి మాడుగుల నాగరాజు,భూక్య అనిల్,నున్న రంగారావు, నర్వినేని పుల్లారావు,మైబు,కోట కుమార్,మాజీ ఎంపీటీసీ రాంజీ,గుగులోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న క్వింటాకు రూ.2365

**గుండాల నవంబర్ 1 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో రాజకీయ అఖిలపక్షం ఆధ్వర్యంలో మొక్కజొన్న రేటు నిర్ణయించారు. క్వింట రూ.2365గా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యాపారస్తులు అన్ని రాజకీయ పార్టీలు నేతలు పాల్గొన్నారు



## నిర్మాణదశలో అనుమతులు లేకుండా

# స్కూల్ సీజ్ చేయాలి

- మొద్దు నిద్ర పోతున్న విద్యాశాఖ అధికారులు,
- ఇంటర్నేషనల్ హైస్కూల్ నిర్మాణ దశలో ఉండగా విద్యార్థులకు భద్రత కరువు,
- ప్రగతి మెలోరి ఇంటర్నేషనల్ హైస్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 1(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్, సర్వే నెంబర్ 149, ఇంటర్నేషనల్ హైస్కూల్ ఈ విద్యా సంవత్సరానికి (2024-2025) ఎలాంటి విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండానే, స్కూల్ని ప్రారంభించడం, అడ్మిషన్లు తీసుకోవడం ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం బహు విడ్డూరం స్కూలు అనుమతులు లేకుండా ప్రారంభించడం చట్టం విరుద్ధమైతే,కనీసం






భవన్ నిర్మాణం కూడా ఇప్పటివరకు పూర్తి కాలేదు. హెచ్ డిఏ నుంచి స్కూల్ భవనానికి అనుమతులు తీసుకున్న ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయకుండానే హెచ్ఎండిఏ నుంచి బిల్డింగ్ అక్యుపెన్సీ ఫైర్, ట్రాఫిక్ ఎన్ఓసిలు పొందకుండానే స్కూలు ప్రారంభించి ఎలా నడిపిస్తున్నారని అనుమతులు లేకుండా స్కూలు ప్రారంభించి నడిపించడం . నిర్మాణ దశలోనే స్కూల్ తరగతులు నిర్వహించడం వల్ల పిల్లలు భద్రతపై పెను ప్రమాదం కలదు కావున ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు హెచ్ఎండిఏ అధికారులు తక్షణమే స్కూల్ని నిర్మాణం పూర్తయ్యే దాక సీజ్ చేయాలని, అనుమతులు లేకుండా- నిర్మాణం పూర్తి కాకుండా , అడ్మిషన్ తీసుకొని ఆక్రమణగా స్కూలు ప్రారంభించిన ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి, ఇప్పటికే చదువుతున్న పిల్లలకి పక్కనే ఉన్న ప్రగతి స్కూల్‌కి బదిలీ చేయాలని డీఈఓ హెచ్ఎండిఏ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆకుల సతీష్ పేర్కొన్నారు.





# జోరువాన..హైరానా

**మాదాపూర్-నవభూమి:** హైటెక్‌సిటీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం జోరు వర్షం కురిసింది. గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు, అండర్ పాస్‌లు నీటితో నిండిపోయాయి. కొత్తగూడ నుంచి కొండాపూర్ వెళ్లే మార్గంలో భారీగా వరద చేరింది. ఓ ఆర్టీసీ బస్సు లోపలికి సైతం వరద వెళ్లడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. జీహెచ్ఎంసీ మాన్‌సూన్ బృందాలు కనిపించకపోవడంతో ట్రాఫిక్ పోలీసులే మ్యాన్‌హోళ్ల వద్ద చెత్తా చెదారాన్ని తొలగించారు. నగరంలో అత్యధికంగా మాదాపూర్‌లో 5.8 సెంటీమీటర్లు, గచ్చిబౌలిలో 5.6, చందానగర్ పీజేఆర్ స్టేడియం ప్రాంతంలో 4.1, ఎంఎంటీఎస్ లింగంపల్లిలో 3.8 సెం.మీ వర్షపాతం నమోదైంది.



# మసకబారిన అభివృద్ధి

- అభివృద్ధికి ఆమడ దూరంలో ఇల్లందు శివాలయం






**హైదరాబాద్, సెప్టెంబర్ 1, నవభూమి ప్రతినిధి-** స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇల్లందులోని శివాలయం అభివృద్ధికి చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. దీనికి సంబంధించి దేవదాయ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు. దుస్థితి నానాటికీ తీసికట్టుగా ఇప్పుడు భక్తుల మధ్యలో ఇది ప్రకంపనలు ఈ ఆలయానికి పాలకవర్గానికి చైర్మన్గా ఉన్న పట్టాభి ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఈ పరిణామాల నేపథ్యంలోనే దేవదాయ శాఖ దృక్యం చేసుకొని లోతుగా దర్యాప్తు జరపాలని, పాలకవర్గాన్ని సమూలంగా మార్చి ఇల్లందులోని శివాలయం అభివృద్ధికి దోహదపడాలని పలువురు వాస్తవానికి మాదారం స్టిల్ ప్లాంట్కు కు ఇచ్చిన దానిలో దేవుని మాన్యం 100ఎకరాలకు గాను నష్ట పరిహారం ఎక్కడ ? అనేది సందేహాస్పదంగా మారింది.ఆ డబ్బులు దేవదాయ శాఖ కు వెళ్లిందా లేదా పర్స శాఖకు వెళ్లిందా అనే సందేహాలు ఉన్నాయని అభిప్రాయం సర్వత్రా నెలకొన్నది. 630ఎకరాల దేవుని మాన్యం ద్వారా ప్రతి సంవత్సరం వస్తున్న ఎకరానికి 1000రూపాయల కౌలు దేవదాయ శాఖ అకౌంట్లో వెళ్లిందా లేకపోతే అదికూడా సొంత అకౌంట్ లోకి పోయిందా అంటున్నారు. లేక అమ్మ వారి దేవాలయ ప్రాంగణంలో జాతర నిర్వహణ ద్వారా ప్రతి ఏటా వచ్చే 1కోటి 36లక్షలు ఎక్కడ?ఎక్కడ చూసిన ఒక అవకతవకలు మరియు వారి లీలలు ఎన్ని రాసిన అంటూ ఉండదు అనడం సందర్భోచితం.

**గిరిజన చట్టాలకు ఎగనామం**

ఒకటా రెండా ఎన్ని గిరిజన చట్టాలు ఉన్నా వారికి చుట్టాలే అంటున్నారు. మొత్తం సమాజాన్ని,చట్టాలను తప్పు దోవ పట్టిస్తూ అవినీతితో రాజ్యమేలుతు కోట్లకు పడగెత్తారు అంటున్నారు.కోటమైసమ్మ అమ్మ వారి దేవాలయాన్ని అభివృద్ధి కాకుండా అడ్డు కట్ట వేశారు. అభివృద్ధి ఎందుకు చెయ్యడం లేదని సందేహం రావచ్చు. అమ్మ వారి ఆలయం బాగా అభివృద్ధి అయితే మొత్తం లావా దేవీలు పూర్తి ప్రభుత్వ అధీనంలోనికి వెళ్ళిపోతాయానే భయం ఉంది అనే ప్రచారం నెలకొంది. ఆలయ చైర్మన్ పదవి పర్స వారి నుంచి విముక్తి చేసి భక్తులకు ఆలయానికి న్యాయం చేయాలని డిమాండ్ బాగా ఉంది. రాజ్యాంగ పరంగా ప్రతి ప్రభుత్వం మార్పు చెందినప్పుడు చైర్మన్ను మారుస్తారు .కాబట్టి,పట్టాభి వారు అనుకున్నది సాగదు కాబట్టి,అమ్మ వారి దేవాలయ పరిధిలో ఉన్న భూమి 548 సర్వే నెంబర్ పై ప్రభుత్వం పూర్తి ప్రక్షాళన చేస్తుంది కాబట్టి యదా రాజా తదా ప్రజా అన్నట్టుగా పరిస్థితులు ఉన్నాయి. వారి పూర్తి అవినీతి భాగోతం బట్టబయలు అవుతుంది అనే సందేహాలు లేకపోలేదు.కాబట్టి ట్రస్ట్ పై పూర్తి నివేదిక ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి,ట్రస్ట్ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం వివరాలు తెలియజేయాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి, ట్రస్ట్ అధీనంలో అక్రమంగా పెట్టుకున్న భూములను ప్రభుత్వపరం చెయ్యాల్సి ఉంటుంది. ఫలితంగా గిరిజన చట్టం 1/70యాక్ట్ అమలు ఉన్న ప్రాంతంలో ఉన్నత వర్గానికి చెందిన పర్స వారి లూటి నడవదు. ఈ పరిణామాల నేపథ్యంలో అమ్మ వారి గుడి వెనకాల సంపాదన చేసుకున్న గుట్ట భాగోతం బయటకు వస్తుంది.ఇన్నాళ్లుగా ప్రభుత్వాన్ని అక్కదో పట్టించినందుకు, చట్టాన్ని తప్పు దారి పట్టించినందుకు అవసరం అయితే శిక్షలు అనుభవించాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇలాంటి ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే చేంతాడంతా, విప్పు కుంటూ పోతే విప్పలేని కఠిన చిక్కుముల్లంతా ఎన్నో కారణాలు ఉన్నాయి. అందుకే సదరు నేత చైర్మన్ గా ఉన్నటువంటి ఏ దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు అనే అపార్టు ఉంది.

**అస్సలు అన్ని అవకతవకలకు పాల్పడి కూడ చట్టం నుండి ఎలా తప్పించుకున్నారు**

ఇలాంటి ఎన్ని అక్రమాలు, అన్యాయాలు చేస్తున్నా , వారికి జోలికి ఎవరు ఎందుకు వెళ్లడం లేదు. వారి అన్యాయాలు బయటకు ఎందుకు రావడం లేదంటే మొదట ఆయన చేసే పని ఏ పార్టీ అధికారంలో ఉంటె వారికి అనుకూలంగా ఉంటారు. ఏ పార్టీ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గంలో ఉంటె ఆ ఎమ్మెల్యే తో సాన్నిహిత్యం కొనసాగిస్తారు. ఏ వానకు ఆ గొడుగు అన్నట్టు ఏ పార్టీ అధికారంలోనికి వస్తే వారి చెంతకు చేరిపోతారు. ఇక అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తి, శక్తి పై ఎవరు మాత్రం ఎదురు నిలబడగలరు. ఏండోమెంట్ అధికారులు ఉన్నా కానీ నామ మాత్రమె .ఎందుకంటే వారు చెంతనుండగా మనకెలా చింత అన్నట్టు వారికి వారు చెప్పినట్టు లెక్క పత్రాలు చూపిస్తే కొంత గొప్ప .వారి పై కూడ రామయ్య వారు కనికరం చూపించి కొంత ఆర్థిక పరంగా మరియు వారి ఉద్యోగ విషయాల్లో ప్రమోషన్స్ లాంటివి అప్పనంగా దొరుకుతాయాని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**స్థానిక ప్రజల మనోగతం**

ఇక స్థానిక ప్రజల ఎలా భరిస్తున్నారు అంటే స్థానిక గ్రామ పంచాయతీనే తన అధీనంలో పెట్టుకుని తన రాజ్యాన్ని విస్తరస్తున్న పరిస్థితి ఉంది..స్థానికదాదాపు మూడు నాలుగు గ్రామ పంచాయతీలు అన్ని గిరిజన పంచాయతీలే వారి అమాయకత్వంమె దొర వారికి ఆయుధం .గ్రామాల్లో కొంతమందిని తన అనుచరులుగా పెట్టుకొని , వారికి కొన్ని తాయిలాలు ఇస్తూ అలా తనకు వ్యతిరేకంగా ఎవరైనా ఇబ్బంది కలిగే సృష్టించే ప్రయత్నం చేస్తే అయనకు ఉన్నా అనుచరులను ప్రయోగం చేస్తాడు. ఆయన లేకపోతే దేవాలయం లేదు దేవుడు లేడు అన్నట్టు వారితో ప్రకటనలు ఇప్పించడం మరొక వింత.

**సీఎం చొరవ చూపాలి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆలయాల అభివృద్ధికి దృష్టి పెట్టాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తున్నది. తక్షణమే ఇల్లందుపరలోనే ఉన్న దేవాలయాల అన్నిటిపై ఫొటోస్ పెట్టి తక్షణ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఆలయాల ప్రక్షాళనకు తెరలేపి విచారణ జరిపి అభివృద్ధికి సహకరించాలని, విచారణకు ముఖ్యమంత్రి ఆదేశించి భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని కోరుతున్నారు.